క్లుప్తంగా

'కార్డియాలజిస్టుగా స్థిరపడతా'


మాచర్ల సాయిషిర్డి

సాక్షి, భీమవరం: పట్టణంలోని మారుతీనగర్‌కు చెందిన మాచర్ల సాయిషిర్డి ఎయిమ్స్ పరీక్షా ఫలితాల్లో ఓబీసీ కోటలో 70వ ర్యాంకు సాధించింది. మాచర్ల శివభాస్కరరావు, సునీత దంపతుల ఏకైక కుమార్తె సాయిషిర్డి ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసింది. మెడికల్ పీజీ చేయాలనే లక్ష్యంతో 7 నెలల పాటు ఢిల్లీలో ప్రత్యేకంగా శిక్షణ పొంది అనంతరం మూడు నెలలుగా ఇంటి వద్దనే ఉంటూ కష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించింది. సాయి షిర్డి మాట్లాడుతూ జనరల్ మెడిసిన్ అనంతరం కార్డియాలజిస్టుగా రోగులకు సేవలందించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు.

బేతని చర్చిలో మహిళలకు సన్మానం


భీమవరం బేతని చర్చిలో మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: మదర్స్ డే సందర్భంగా బేతని చర్చిలో ఆదివారం మహిళలకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ యు పుష్పరాజ్ మాట్లాడుతూ ప్రపంచంలో అన్నింటికంటే విలువైనది తల్లేనని అమ్మ ప్రేమ ఎంతో విలువైనదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టా దేవరాజ్, పట్టా ఇందిరా, బి జ్ఞానకుమారి, పి అలీస్, పి వనిత, పి సోని, ఎస్ నీలిమ, పి జాన్సీ పాల్గొన్నారు.

నీతి కథల పఠనంతో నైతిక విలువలు

అత్తిలి : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం అత్తిలి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులచే నీతి కథలను చదివించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయిని కె సౌమ్య విద్యార్థులకు మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు పద్యాలు, శ్లోకాలపై అవగాహన కల్పించారు. కేరమ్, చెస్ పోటీలు నిర్వహించారు. నీతికథల పఠనంతో విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకుంటారని, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని గ్రంథాలయాధికారి డి.కృష్ణారావు అన్నారు. కార్యక్రమంలో జి. నాగేశ్వరరావు, గంధం శేషవేంద్రరావు, ఎం.శ్రీదేవి పాల్గొన్నారు. ఆరవల్లి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులతో నీతి కథలు చదివించారు. గ్రంథాలయాధికారి సత్తి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం (టీఓసీ) : పట్టణంలోని గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో ఆదివారం వేసవి శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. గ్రంథాలయాధికారి వానపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు పలు పాఠ్యాంశాలపై అవగాహన కల్పించారు. స్పోకెన్ ఇంగ్లిష్, తెలుగు పద్యాలు, నీతి కథలు, హిందీ, దేశభక్తి గీతాలు నేర్పించారు. విశ్రాంత ఉద్యోగ లు, ఉపాధ్యాయులు, ఎన్.సాల్మన్‌రాజు, మహాశివ భట్టు లక్ష్మణరాజు, ఎ.జనార్ధన రావు, ప్రత్తి వీరాస్వామి విదార్థులకు వివి ధ అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

వృద్ధులకు 'సంచార' వైద్య సేవలు

తణుకు టౌన్ : తణుకు పట్టణం, పాతూరు, కే.సావరం గ్రామాల్లో ఆదివారం సంచార వైద్యశాల ద్వారా వైద్య సేవలు అందించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిసా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 8 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ హుస్సేన్ అహ్మద్, జనరల్ వైద్యు లు డాక్టర్ సుంకవల్లి రామకృష్ణ వైద్య సేవలు అందించారు. సంఘ సభ్యులు ఎంవీఎస్ చలపతిరావు ఆర్థిక సహాయంతో ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఏ కరుణాకర్, కార్యదర్శి కేవీ సత్యనారాయణ, కోశాధికారి ఆర్జి భాస్కరరావు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మాతృమూర్తులకు సత్కారం

తాడేపల్లిగూడెం (టీఓసీ) : పట్టణంలోని సత్యవతి నగర్ ఉమర్ ఆలీషా ఆశ్రమంలో ఆదివారం మాతృ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువులు కరిబండి రామకృష్ణ, బడుగు చంద్రశేఖర్, చిక్కాల అంబిక, సుభద్ర గుప్తా తదితర యోగా సాధకుల సమక్షంలో 15 మంది మాతృమూర్తులను సత్కరించారు. వక్తలు అమ్మ అను బంధం తదితర విశేషాలను వివరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు.

లయన్స్‌క్లబ్ ఆఫ్ డైమండ్స్ ఆధ్వర్యంలో..

కనిపించే దైవం అమ్మా అని లయన్స్ క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎంవీ రమణారావు అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో మాతృ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పేరిచర్ల ఫౌండేషన్ అధ్యక్షుడు మురళీకృష్ణంరాజు అధ్యక్షత వహించారు. మాతృమూర్తులను సత్కరించారు.

క్రికెట్ కిట్ల పంపిణీ

తణుకు అర్బన్ : కారుమూరి సేవా సమితి ఆధ్వర్యంలో యువనేత కారుమూరి సునీల్‌కుమార్ ఆదివారం క్రీడాకారులకు క్రికెట్ కిట్లను అందజేశారు. సరెళ్ల వీరతాత, క్రీడాకారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమద్ జయంత్యుత్సవాలు


దాసాంజనేయస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


ఎల్‌వీఎన్ పురంలో అభయాంజనేస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు


కోమటిగుంటలో స్వామివారికి వెండి తమలపాకుల దండను బహూకరిస్తున్న సోదరులు

సాక్షి, భీమవరం: పట్టణంలోని మారుతి సెంటర్లో వేంచేసియున్న దాసాంజనేయ స్వామికి హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు నాలుగువేల లీటర్ల ఆవుపాలతో ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ కలశాలతో ఆవుపాలను అందించి స్వామివారి అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయానికి భక్తులు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తరలివచ్చారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆవుపాలతో స్వామి వారిని అభిషేకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడవాడలా హనుమాన్ జయంతిని ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారని అన్నారు. నాలుగు వేల లీటర్ల ఆవుపాలతో స్వామివారిని అభిషేకించడం ఎంతో పుణ్య కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, మావుళ్ళమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, జేసీ ఎస్ కన్వీనర్లు చెల్లబోయిన సూర్య ప్రకాష్, కోమటి రాంబాబు, ఆలయ పాలక మండలి చైర్మన్ పరుచూరి వెంకట చిన నాగేశ్వరరావు, డైరెక్టర్లు మాదిరెడ్డి శ్రీనివాస్, మాదాసు రంగబాబు, ఓలేటి వెంకట రాధాకృష్ణ, కుప్పిలి సౌజన్య, ముత్యాలపల్లి లక్ష్మి, బండి శ్రీదుర్గా, ఘంటసాల భాస్కర్ శర్మ పాల్గొన్నారు. అనంతరం సుంకర పద్దయ్య వీధిలోని ఆంజనేయ స్వామిని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అభయాంజనేయ స్వామి కృప ప్రజలందరిపై ఉండాలి

భీమవరం అర్బన్: అభయాంజనేయ స్వామి కృప ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని ఎల్‌వీఎన్ పురంలో అభయాంజనేయ స్వామి 21 అడుగుల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావం ఉన్నప్పుడే శాంతి నెలకొంటుందని గ్రామ ప్రజలంతా ఎంతో భక్తి శ్రద్ధలతో 21 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పెచ్చెట్టి కృష్ణ, ధనలక్ష్మి, పెచ్చెట్టి బులివెంకన్న, సీతామహాలక్ష్మి, వీరవల్లి శ్రీనివాసరావు, నాగ వెంకటరమణ, కాలా జయకిషోర్, లక్ష్మీ భవాని, వీరవల్లి శ్రీనివాస్, శ్రీలక్ష్మి, వీరవల్లి వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, పెచ్చెట్టి నాగపెంటయ్య, వరలక్ష్మి, బొక్కా సత్యకృష్ణ, వనజ దంపతులు స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్ కేతా నాగబాబు, పెచ్చెట్టి పవన్‌కుమార్, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, నామన మహేష్, తిరుమాని ధనంజయ రాజు, మానేపల్లి నాగన్న బాబు పాల్గొన్నారు. తోకతిప్పలో గరవళ్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మండలంలోని తోకతిప్పలో గరవళ్లమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్ తిరుమాని శ్రీనివాస్, జేసీఎస్ మండల కన్వీనర్ కోమటి రాంబాబు, మానేపల్లి నాగన్న ఉన్నారు.

ఉండిలో..

ఉండి: హనుమాన్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా భక్తులు ఘనంగా నిర్వహించారు.ఆదివారం ఉదయం నుంచి ఉండి, చెరుకువాడ, కలిసిపూడి, పాములపర్రు, ఆరేడు గ్రామాల్లో భక్తులు స్వామివారి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేసారు. తమలపాకులతో లక్షపత్రి పూజ అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఉండిలోని పంచముఖ దాసాంజనేయస్వామి ఆలయంలో పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. జామి శివకుమార్, తానంకి సత్యనారాయణ దంపతులు పూజల్లో పాల్గొన్నారు.

ఘనంగా ఉత్సవాలు

కాళ్ల: మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఆంజనేయస్వామి ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ప్రధానంగా కాళ్ల, సీసలి, కాళ్లకూరు, పెద అమీరం, కోపల్లె, బొండాడ, కోమటిగుంట, మాలవానితిప్ప, కలవపూడి, ఏలూరుపాడు తదితర గ్రామాల్లోని ఆంజనేయ స్వామి ఆలయాలను చలువ పందిళ్లతో అందంగా అలంకరించారు. కోమటిగుంటలో బోణం శివకుమార్, మధుకుమార్ సోదరులు స్వామివారికి రూ.10వేలు విలువైన వెండి తమలపాకుల దండను స్వామివారికి బహూకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు, కీర్తనలతోపాటు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఊరేగింపులు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అఖండ రామాయణ పారాయణంతోపాటు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

వీరవాసరం: నేటి సమాజంలో యువత అధిక మొత్తంలో మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని, దీన్ని నివారించేందుకు యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఎస్ఎఫ్ఐ చేస్తున్న కృషి అభినందనీయమని వీరవాసరం ఎస్సై పి.రమేష్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (యస్.ఎఫ్.ఐ) వీరవాసరం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సే నో టు డ్రగ్స్ అనే నినాదంతో ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌ను యస్.ఎం.బి.టి. ఎ.వి-యస్.ఎన్ డిగ్రీ కళాశాల ప్రధాన ఉపాధ్యాయుడు వి.నరసింహారావు, వీరవాసరం ఎస్సై పి.రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మాదక ద్రవ్యలు అనేవి సమాజంలో పెద్ద సమస్యగా మారుతున్నాయని అధిక మొత్తంలో నేరాలకు ఈ మత్తు పదార్థాలే పురికొల్పుతున్నాయన్నారు.దీనిని అదుపుచేయడానికి పోలీసు శాఖ అవిశ్రాంతంగా కృషి చేస్తోందని దానికి విద్యార్థులు కూడా తమ వంతు సహకారం అందించి సహకరించాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.పెద్దిరాజు, పి.శ్రీకాంత్, కె.నారాయణ, పి.బాలాజీ పాల్గొన్నారు.

కోరుకొల్లులో రక్షణ సువార్త మహాసభలు

పాలకోడేరు: పాలకోడేరు మండలంలోని కోరుకొల్లు సెయింట్ పాల్ దేవాలయ ఆవరణలో యేసు క్రీస్తు రక్షణ సువార్త మహాసభలు మూడు రోజులుగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఈ సభలకు హైదరాబాదుకు చెందిన డాక్టర్ అంజలి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజమండ్రి దైవజనులు పెదలంక జాన్ మంగాచార్యులు ఈ సభలలో వాక్యోపదేశం చేసారు. ఈ సభలకు వై జయరాజు అధ్యక్షత వహించారు. సీతారత్నం మాండ్రుమాక డేవిడ్ పిల్లిళ్ల గాంధీ రాజేష్ ఆర్థిక సహకారం అందించారు. సియోను, సీఆర్ రాజ్ కుమార్ స్వామి, రాజు, సంఘ పెద్దలు, యూత్, సండే స్కూల్ చిన్నారులు, సంఘస్తులు సహకరించారు. యూపీఏ మండల అధ్యక్షుడు గోపె సాల్మన్ రాజు, బూసి జయప్రసాద్, తంగేళ్ల ఆనంద్ గాబ్రియేలు, రత్నరాజు, శౌరి, ఆసాపు రాజు ఆనందరావు, ఈడూరు, కోరుకొల్లు, మోగల్లు, మైప, గరగపర్రు, యండగండి తదితర ప్రాంతాల నుండి విశ్వాసులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


నర్సింహపురంలో గురువులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

సాక్షి, భీమవరం: భీమవరం పట్టణం నర్సింహపురం శ్రీరాఘవేంద్ర ఐటీఐ కళాశాలలో విద్యనభ్యసించిన పూర్వవిద్యార్థులు ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకుని సందడి చేశారు. 30 ఏళ్ల క్రితం ఐటీఐ కళాశాలలో విద్యనభ్యసించి ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ విద్యార్థులంతా తిరిగి ఒకే వేదికపై కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఉద్దరాజు వేణుగోపాలరాజు, ప్రిన్సిపాల్ యు సత్యనారాయణరాజు, ఎం శ్రీనివాసరావు, జి మల్లికార్జునస్వామిని ఘనంగా సత్కరించారు.

ఘనంగా తెప్పోత్సవం


కోనేరులో ఊరేగుతున్న భూదేవి, శ్రీదేవి సమేత ఆదికేశవ ఎంబేరుమానార్ స్వామి

నరసాపురం: పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ ఆదికేశవ ఎంబేరుమానార్ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి ఆలయం ఎదురుగాఉన్న కోనే రులో స్వామవార్ల తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. భూదేవి, శ్రీదేవి సమేత ఆదికేశఎంబేరుమానార్ స్వామిని విశేషంగా అలంకరించి కోనేరులో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పండితులు సుదర్శనం శేషాచార్యులు, సముద్రాల శఠగోపాచార్యులు, కిడాంబి వెంకటార్యులు, ఈయుణ్ణి లింగాచార్యులు, వెంటళ వెంకటాచార్యులు, ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పుష్పాల వెంకటకష్ణ, ఈఓ చాగంటి సురేష్‌నాయుడు పాల్గొన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

అమ్మవార్ల ఆలయాల్లో తెలంగాణ ఎమ్మెల్యే పూజలు


చల్లాలమ్మ అమ్మవారి ఆలయంలో తెలంగాణ ఎమ్మెల్యేను సత్కరిస్తోన్న దృశ్యం

నరసాపురం: తెలంగాణ ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖా అజ్మీరా ఆదివారం నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ఆచంట ఆనంద్‌కుమార్ ఇంటికి వచ్చారు. పీచుపాలెం చల్లాలమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. ఈ పూజల్లో ఆనంద్‌తో పాటు, రాష్ట్ర కనీసవేతనాల సలహామండలి చైర్‌పర్సన్ బర్రి లీల, మత్స్యకారా సొసైటీల సంఘం జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం పాల్గొన్నారు. అనంతరం ఆమె ఎల్‌బీచర్ల గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయంలో పూజ లు చేసి అమ్మవారికి బంగారు ముక్కుపుడక నిమిత్తం రూ.25 వేలు విరాళం అందించారు.

ఉత్సాహంగా శోభాయాత్ర


పాలకొల్లులో శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: హనుమద్ జయంతి సందర్భంగా పట్టణంలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో హిందువులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక యడ్లబజారు సెంటర్ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నుంచి ప్రారంభించిన శోభాయాత్ర పట్టణ మెయిన్‌రోడ్డు, పెదగోపురం, గాంధీబొమ్మల సెంటర్, లాకు సెంటర్, రైల్వేగేటు సెంటర్, పూలపల్లి గ్రామం మీదుగా కొనసాగించి హౌసింగ్‌బోర్డు రామాలయం వద్ద యాత్రను ముగించారు. దారి పొడవునా కాషాయ జెండాలు పట్టుకుని జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసుకుంటూ శోభాయాత్రను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తటవర్తి కృష్ణమూర్తి, సునీత, భరత్, రావూరి సుధ, కోరాడ శ్రీనివాసు, గాదె వెంకన్న, జక్కంపూడి కుమార్ పాల్గొన్నారు.

యలమంచిలిలో...

యలమంచిలి: జై శ్రీరామ్ నినాదాలతో చించినాడ నుంచి దొడ్డిపట్ల వరకు సుమారు 15 గ్రామాల్లో రోడ్లన్నీ హోరెత్తాయి. హనుమద్ యంతి సందర్భంగా ఆదివారం మండలంలోని చించినాడ గ్రామం నుంచి దొడ్డిపట్ల గ్రామం వరకు సుమారు 25 కిలోమీటర్ల మేర భజరంగ్‌దళ్, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తల ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ జరిగింది. సాయంత్రం మూడు గంటలకు చించినాడ బైపాస్ రోడ్డులో ఉన్న హనుమాన్ విగ్రహం వద్ద భజరంగ్‌దళ్ కన్వీనర్ ముత్యాల చంటి జెండా ఊపి ఈ బైక్ ర్యాలీని ప్రారంభించారు. చించినాడ, యలమంచిలి, మేడపాడు, శిరగాలపల్లి, కట్టుపాలెం, ఇలపకుర్రు, సుంకరపాలెం, గుంపర్రు మీదుగా కాంభొట్లపాలెం వెళ్లింది. అక్కడి నుంచి యూటర్న్ తీసుకుని గుంపర్రు, ఇలపకుర్రు, కుమ్మరిపాలెం, అబ్బిరాజుపాలెం మీదుగా కొనసాగి దొడ్డిపట్ల సెంటర్లో ఉన్న అభయాంజనేయస్వామి ఆలయం వరకు ఈ బైక్ ర్యాలీ జరిగింది. ర్యాలీలో పాల్గొన్న వారికి మేడపాడు, కట్టుపాలెం సెంటర్లో స్థానికులు తేనీరు ఇచ్చారు. అబ్బిరాజుపాలెంలో వేద పండితులు మానేపల్లి సుబ్బారావు ర్యాలీకి పంచ హారతులు, పుష్పాలతో స్వాగతం పలికి, నిర్వాహకులను సన్మానించారు. ర్యాలీ అనంతరం దొడ్డిపట్లలో భక్తులందరికీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ర్యాలీ నిర్వహణకు వినుకొండ శివ, గెల్లు సాయి, పిల్లి మాధవ్, గుబ్బల బాబ్జి, ప్రకాష్, వీరా జయ రామాంజనేయులు సహకారం అందించారు.

టీడీపీ వల్లే టిడ్కో గృహాలు ఆలస్యం

జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్


తొమ్మిదో వార్డులో మహిళతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్ : టిడ్కో గృహాలు లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో ఆలస్యం కావడానికి గత టీడీపీ ప్రభుత్వమే కారణమని జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ లబ్ధిదారులకు వివరించారు. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఓట్ల కోసం లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించి మోసం చేశారని దుయ్యబట్టారు. పట్టణంలోని 9వ వార్డులో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ పట్టణంలో అద్దెలు చెల్లించలేకపోతున్నామని టిడ్కో గృహాలు అందించాలని కోరడంతో శ్రీనివాస్ స్పందించారు. టిడ్కో గృహాలు పనులు పూర్తి కాకుండానే ఎమ్మెల్యే నిమ్మల గృహ ప్రవేశాలు చేయించారని ఆరోపించారు. అప్పటికి ప్లంబింగ్, మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులు ఏమీ కల్పించలేదన్నారు. అంతేకాకుండా పనులు చేసిన ఎల్‌అండ్‌టీ సంస్థకి కూడా ఒప్పందం ప్రకారం బిల్లులు చెల్లించలేదన్నారు. లబ్ధిదారులకు 20 ఏళ్లకు బ్యాంకులో తాకట్టు పెట్టి అప్పు పత్రాలు చేతిలో పెట్టారని ఆరోపించారు. అయితే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దూరదృష్టితో ఆలోచించి రూ.500 చెల్లించిన పేదలకు ఉచితంగా టిడ్కో గృహాలు అందించారన్నారు. అలాగే మిగిలిన కేటగిరీ వారికి కూడా రాయితీలు కల్పించారని వివరించారు.

త్వరలో 2వేల మందికి ఫ్లాట్‌లు అప్పగింత

రానున్న రెండు నెలల్లో 2వేల మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అందించనున్నామన్నారు. వీరికి సంబంధించి రిజిస్ట్రేషన్, ఇతర మౌలిక సౌకర్యాలు పనులు పూర్తి చేయిస్తున్నామన్నారు. మిగిలిన వారందరికీ డిసెంబర్ కి అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, పెదగోపురం చైర్మన్ కోరాడ శ్రీనివాస్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్, దిగమర్రు సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్, వార్డు ఇన్‌చార్జ్ రుంకాని దుర్గారావు, వార్డు నాయకులు అమలాపురం జ్యోతిబాలాజీ, లంక శ్రీను, గోనేటి నరసింహం, శంకరావు శ్రీను, పార్టీ నాయకులు జోగాడ ఉమామహేశ్వరరావు, మద్దా చంద్రకళ, పైలా రాజశ్రీ, శిడగం రమణ, పీటర్‌సన్ చిన్ని, పోకల వెంకన్న, గంటా నరేష్‌బాబు పాల్గొన్నారు.

భక్తులతో ముత్యాలమ్మ ఆలయం కిటకిట

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లిలో ఉన్న శ్రీబండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీగా తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తమ మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు రావడంతో అమ్మవారి ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆలయ కమిటీ చైర్మన్ కొల్లాటి రామారావు, ఈఓ డి.రామకృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

16 నుంచి రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

పాలకొల్లు అర్బన్: మండలంలోని ఉల్లంపర్రు మాంటి స్సోరీ స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 16 నుంచి 19 వరకూ అండర్-17 రాష్ట్రస్థాయి బాయ్స్ అండ్ గరల్స్ కవు రు శ్రీనివాస్ కప్ బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ స్కూల్ అధిపతి ఎంఎస్ వాసు తెలిపారు. ఈ పోటీలకు సంబంధించి ఆదివారం క్రీడా ప్రాంగణాన్ని జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ పరిశీలించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 26 జట్లు హాజరుకానున్నట్లు తెలిపారు. 400 మంది క్రీడాకారులు, 250 మంది కోచ్‌లు, పీడీలు హాజరుకానున్నట్లు చెప్పారు. వీరికి ఆతిథ్యం ఉల్లంపర్రు మాంటిస్సోరీ స్కూల్లో అందిస్తున్నట్లు ఎంఎస్ వాసు తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక ఉంటుందన్నారు.

జిన్నూరులో సీతారాముల కల్యాణం

పోడూరు: హనుమద్ జయంతి సందర్భంగా జిన్నూరులోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం భద్రాచల సీతారామచంద్రస్వామి వార్ల కల్యాణ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భద్రాచలం నుంచి రథయాత్రగా వచ్చిన సీతారాములకు పండితుల మంత్రోర్చనలతో, మేళతాళాలతో, 108 మంది దంపతులతో స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు.

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరం

సాక్షి, భీమవరం: డాక్టర్ వైఎస్సార్ ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం భీమవరంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన భీమవరం ఆర్టీసీ డీఎం ఎ.గిరిధర్‌కుమార్, విద్యార్థులకు డి.రామనాగేశ్వరరావు, విశ్రాంతి ఉపాధ్యాయులు తల్లి గొప్పతనాన్ని కథలు రూపంలో చెప్పారు. తదనంతరం పుస్తక పఠనం, పుస్తక సమీక్ష, డి.శ్యామ్ నృత్యంలో శిక్షణ, కె.శ్యామల చిత్రలేఖనంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చదువరుల సంఘం అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం, చెరుకువాడ రంగసాయి, కలిగొట్ల గోపాల శర్మ, గ్రంథాలయ అధికారి యస్. వెంకటేశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు

పదో తరగతి విద్యార్థినికి అభినందన

పాలకోడేరు: పదో తరగతి పరీక్షల్లో 581 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన కూర్మాల సుబ్బలక్ష్మి సుదీప్తిని శృంగవృక్షం ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆదివారం మెమెంటో ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అత్యం సూర్యప్రకాశరావు మాట్లాడుతూ సుబ్బలక్ష్మి సుదీప్తి భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సోము రామకృష్ణ, యానాది శెట్టి, గ్రంధి రాజా, కూర్మాల కాశీ, పూర్ణా రావు, నారాయణరావు, రాజా నరసింహారావు, కుసుమ గుప్త, నాగరాజు, గంగరాజు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

సాక్షి, భీమవరం: మంచి పరివర్తన కలిగివుంటే రౌడీషీట్లు తొలగించే అవకాశముందని భీమవరం వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అడబాల శ్రీను అన్నారు. ఆదివారం పోలీసుస్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలిసి తెలియక ఏదైనా కేసుల్లో ఉన్నవారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తే వారు సత్ప్రవర్తనతో ఉంటే రౌడీషీట్లు తొలగించేందుకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని సీఐ తెలిపారు.

వీరవాసరంలో ధ్యాన శిక్షణ

వీరవాసరం: వీరవాసరంలోని సీతారామస్వామి దేవస్థానం ప్రాంగణంలో వీరవాసరం మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమవరానికి చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ అయిశెట్టి నాగ సతీష్ పాల్గొని జ్ఞాన బోధ చేసారు. ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ శ్వాస మీద ధ్యాస ఉంచి ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యం, పరస్పర అవగాహన పాటు జ్ఞానం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ కె.వి.డి.ప్రసాద్,కె.మోహన్ కుమార్, సన్నిధి ఉదయ్, సబ్బారపు కమల, బోళం యర్రాయమ్మ, పాలా మంగతాయారు, బుడబళ్ళ శ్రీదేవి తదితరులు పాల్గొని సామూహిక ధ్యానం చేసారు.

పుత్రసత్తెమ్మ ఆలయ వార్షికోత్సవం

పెనుమంట్ర: మండలంలోని జుత్తిగలో పుత్రసత్తెమ్మవారి ఆలయం 20వ వార్షికోత్సవం సీతారామ శెట్టిబలిజ సేవాసంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు, అన్నసమారాధన నిర్వహించారు.